క్లుప్తంగా

కొండగట్టులో మంచిర్యాల డీసీపీ పూజలు



పూజలు చేస్తున్న డీసీపీ భాస్కర్

మల్యాల: మల్యాల మండలం ముత్యంపేటలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం మంచిర్యాల డీసీపీ భాస్కర్ స్వామి వారిని దర్శించుకుని, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి, శాలువాతో సన్మానించి, ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్‌రావు,ఏఎస్సై శ్రీనివాస్,అర్చకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి: మండల కేంద్రానికి చెందిన ఓల్పుల లావణ్య కు రూ. 3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగ ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారుకి అందజేశారు. వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆదుకోవాలి



మాట్లాడుతున్న కాయితి శంకర్

రాయికల్: ఉపాధి హామీ కూలీ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని సమత సైనికదళ్ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాయికల్ మండలం వీరాపూర్‌లో గుండెపోటుతో మృతి చెందిన రాంలు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సరైన సౌకర్యాలు లేక అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి దాస్ తో పాటు గ్రామ నాయకులున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకపోవాలి



నియామక పత్రాలు అందిస్తున్న సుజిత్‌రావు

మెట్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకపోవాలని పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. కాంగ్రెస్ మహిళా విభాగం నియోజకవర్గ కార్యదర్శిగా మైస లక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా ఓరుగొండ సరిత, నాగజ్యోతి, చిలువేరి మాధవి, లొందే ప్రతిమను నియమించారు. నియామక పత్రాలను ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, అందె మారుతి, కల్లెడ గంగాధర్, ఇప్పపెల్లి గణేష్ తదితరులున్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కోరుట్ల రూరల్: కోరుట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సోమవారం పర్యటించనున్నారు. మల్లాపూర్ మండలం చిట్టాపూర్‌లో ఉదయం 9 గంటలకు సర్వాయ్ పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. 11 గంటలకు మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం, మధ్యాహ్నం 2 గంటలకు కోరుట్లలో కేడీసీసీబీ కోరుట్ల బ్రాంచ్ నూతన భవనం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం మండలంలోని సర్వరాజ్‌పూర్, పైడిమడుగు, జోగిన్‌పెల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గోదాంలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు మల్లాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కేడీసీసీ బ్యాంక్ నూతన భవనాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

అంగన్‌వాడీల బలోపేతమే లక్ష్యంగా

- లబ్ధిదారుల ఇంటి వద్దకే సరుకులు
- సెలవుల్లో కూడా పోషకాహారం పంపిణీ
- వినియోగించుకోవాలని ప్రభుత్వ సూచన



పెగడపల్లి: బతికపల్లిలో లబ్ధిదారులకు పోషకాహారం పంపిణీ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్

పెగడపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మే నెలలో అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం లబ్ధిదారులకు సరుకుల పంపిణీ నిలిచిపోకుండా ఇంటి వద్దనే అందజేయాలని, సరుకుల పంపిణీ చేసిన తరువాత లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి సర్వే చేయాలని ఆదేశించింది. గతంలో మే నెలలో నెల రోజుల పాటు సెలవులిచ్చినా మొదట పక్షం రోజులు హెల్పర్, తరువాత పక్షం రోజులు అంగన్‌వాడీ టీచర్ కేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగించి లబ్ధిదారులకు సేవలు అందించే వారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా అంగన్‌వాడీ కేంద్రాలకు మే నెల మొత్తం సెలవులు ప్రకటించింది. అయితే కేంద్రాలు తెరిచే ఉంటాయి. లబ్ధిదారులు, పిల్లలకు సెలవులు వర్తిస్తాయి. ఈ సమయంలో టేక్ హోం రేషన్ (టీహెచ్‌ఆర్) అమలు చేసింది. మే నెలలో మొదటి పదిహేను రోజులు అంగన్‌వాడీ టీచర్, తరువాత పదిహేను రోజులు హెల్పర్ సెలవులు తీసుకుంటారు. విధుల్లో ఉండే రోజుల్లో సిబ్బంది కేంద్రాలు తెరిచి లబ్ధిదారులకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ఆరేళ్లలోపు చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు బియ్యం, పప్పు, నూనె, పాలు బాలామృతం, కోడిగుడ్లు వంటి సరుకులు అందిస్తున్నారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు సెలవులు వర్తిస్తాయి. విధుల్లో ఉన్న సిబ్బంది టీహెచ్‌ఆర్ పంపిణీ అనంతరం ఇంటింటి సర్వే నిర్వహించి పూర్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులను చేర్పించడం, పిల్లల ఎత్తు, బరువు చూడటం, బడీడు పిల్లలను గుర్తించడం వంటి వివరాలు నమోదు చేసుకుంటున్నారు.

ప్రాజెక్టుల వారిగా లబ్ధిదారుల వివరాలు:

ప్రాజెక్టు	గర్భిణులు	బాలింతలు	6 నెలల లోపు	7 –3	3–6
ధర్మపురి	1027	851	784	4958	4220
జగిత్యాల	2038	1775	1607	9900	9967
మల్యాల	1009	1041	994	5595	4547
మెట్‌పల్లి	2495	2305	1998	12557	11499
మొత్తం	6569	5972	5383	33005	30283

కేంద్రాలు తెరిచే ఉంటాయి



అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అంగన్‌వాడీ సిబ్బందికి సెలవులున్నా కేంద్రాలు తెరిచే ఉంటాయి. అంగన్‌వాడీ టీచర్, హెల్పర్‌లో ఎవరైనా ఒక్కరు కేంద్రంలో అందుబాటులో ఉంటారు. కేంద్రాల్లో వంట చేయకుండా సరుకులు ఇంటి వద్దకే వెళ్లి అందిస్తున్నాం.

– వీరలక్ష్మి, సీడీపీవో, మల్యాల



సారంగాపూర్: మండలంలోని ఒడ్డెరకాలనీ గ్రామ శివారుల్లో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనంలో మొక్కలు పూర్తిగా ఎండిపోయి ఆనవాళ్లు కనిపించడం లేదు. ఈ వనం పూర్తిగా ఎండిపోయి రక్షణలేక ప్రభుత్వ సొమ్ము వృథా అయ్యింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకుని తిరిగి పచ్చదనం పరుచుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
చౌదారపు గంగాధర్,ఎంపీడీవో సారంగాపూర్, సెల్ నం.:9440468508

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

మంత్రిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



అంబేడ్కర్ చిత్రపటం బహూకరిస్తున్న నాయకులు

కోరుట్ల రూరల్: రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఎస్సీ ఉపకులాల మంత్రి దామోదర రాజనర్సింహను కోరుట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు కలిశారు. ఆదివారం జగిత్యాలకు వచ్చిన మంత్రిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదింపజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంబేడ్కర్ చిత్ర పటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో నాయకులు వంతడుపుల అంజయ్య, పేట భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి కాంగ్రెస్ నాయకుల సన్మానం

జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహను కోరుట్ల మండల కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి స్వగృహం ఇందిరా భవన్‌లో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో కొంతం రాజం, బొల్లి నర్సయ్య, చిట్యాల సందీప్, గాజర్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు పూర్తి చేయాలని వినతి

కోరుట్ల: కోరుట్ల, మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు కోరారు. ఆదివారం ధర్మపురికి వచ్చిన మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మల్లాపూర్ మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు కృష్ణారావు తెలిపారు. ఆయన వెంట నాయకులు మహిపాల్ రెడ్డి, ఎడ్ల నవీన్ ఉన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి



అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

జగిత్యాలటౌన్: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల తహసీల్ చౌరస్తాలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే అసలైన నివాళి అని తెలిపారు. కార్యక్రమంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (డిక్కీ) జిల్లా అధ్యక్షుడు నల్ల శ్యాం, మాజీ ఎంపీపీ ధర రమేశ్, మాజీ కౌన్సిలర్లు కల్లెపెల్లి దుర్గయ్య, నక్క జీవన్ నాయకులు బొల్లి శేఖర్, జీవన్, గుండ మధు, స్వామిరెడ్డి, అభి తదితరులు పాల్గొన్నారు.

'ఒయాసిస్ జనని యాత్ర' ప్రారంభం



మొబైల్ ఫెర్టిలిటీ క్యాంపు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల: సంతానం కానివారికి ఒయాసిస్ జనని యాత్ర మంచి అవకాశం అని ఎమ్మెల్యే సంజయ్‌కుమర్ అన్నారు. జగిత్యాల వైద్యులు రూపొందించిన ఓయాసిస్ జనని యాత్ర బస్సును ఆదివారం ప్రారంభించారు. ఇది ఒక మంచి ప్రయత్నం అని, ఓయాసిస్ టీం వారు ఉచితంగా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జ్యోతి, గిరి నాగభూషణం, ప్రముఖ వైద్యులు పద్మిని, శ్రీలత, జిజ్ఞా పాల్గొన్నారు.

సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు

సేవా దృక్పథంతోనే ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఉచితంగా పేద వృద్ధులు 16 మందికి ఉచితంగా నేత్ర శస్త్రచికిత్సలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్ పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం



సురేశ్



శివకుమార్

మేడిపల్లి: బీజేపీ మండల అధ్యక్షులను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆదివారం తెలిపారు. మేడిపల్లి మండల అధ్యక్షుడిగా చిట్యాల సురేశ్, భీమారం మండల అధ్యక్షుడిగా నాగం శివకుమార్‌ను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షులకు బీజేపీ నాయకులు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత యోగా శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి: ఉచిత యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ వేదయోగా శిక్షణ కేంద్రం నిర్వాహకులు, యోగా గురువులు కిషోర్, గంగయ్య కోరారు. మండలంలోని మద్దులపల్లిలో ఉచిత యోగా శిక్షణ తరగతులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజూ యోగా చేస్తే అనారోగ్య సమస్యలు దూరం అవ్వడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.అందరూ తప్పకుండా యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో జుంబా డ్యాన్స్ ట్రైనర్ జంజురు రాజమల్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

సారంగాపూర్: బీర్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008–09 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. అందరి యోగ క్షేమాలను తెలుసుకుని సంతోషంగా గడిపారు.

కోరుట్ల ఆదర్శ విద్యాలయంలో..

కోరుట్లటౌన్: పట్టణంలోని ఆదర్శ విద్యాలయం 1999–2000 టో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆదివారం ఓ ఫంక్షన్ హాల్‌లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ విద్యాలయంలో పని చేసిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గీతా విద్యాలయంలో..

ధర్మపురి: పట్టణంలోని శ్రీదయానంద గీతావిద్యాలయం పాఠశాలకు చెందిన ఎస్సెస్సీ 2007–08 విద్యార్థులంతా కలిసి ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించి, ఆటపాటలతో సందడి చేస్తూ ఉల్లాసంగా గడిపారు. తమ తోటి స్నేహితులు రాజేందర్, మునేశ్ భారత సైన్యంలో పనిచేస్తుండగా వారిని సన్మానించారు.

చెన్నకేశవనాథ ఆలయంలో బలగం డైరెక్టర్ పూజలు



బలగం డైరెక్టర్ వేణుతో ఆలయ కమిటీ సభ్యులు

రాయికల్: పట్టణంలోని చెన్నకేశవనాథ ఆలయంలో ఆదివారం బలగం సినిమా డైరెక్టర్ బలగం వేణు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు సతీశ్ శర్మ ఆలయంలోని పంచముఖ లింగం విశిష్టత గూర్చి వివరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వేణును సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీధర్, సభ్యులు ఏనుగందుల శ్రీనివాస్ సాంబర్ శ్రీనివాస్, మంతెన మహేందర్ రెడ్డి, సంకోజి అశోక్, బత్తిని నిరంజన్ గౌడ్, గట్టుపల్లి శ్రీనివాస్, తిరుమలగిరి వెంకట నరసయ్య, కొత్తపెల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవాలు

కథలాపూర్: మండలంలోని దుంపేట, పెగ్గెర్ల గ్రామాల్లో ఆదివారం శ్రీలక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో స్వామివారికి అర్చకులు అభిషేకాలు చేయగా.. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

పేదల కోసమే ఉచిత వైద్య శిబిరాలు

మెట్‌పల్లి: పేదలను ఆదుకోవడం కోసమే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి జిల్లా కన్వీనర్ ర్యాగల్ల వెలయేశ్వర్ అన్నారు. పట్టణంలోని సేవా మందిర్ కార్యాలయంలో ఆదివారం రక్తనాళాల ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఇందులో 150 పైగా మందికి సిబ్బంది పరీక్షలు జరిపారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ ఎంతో ఖరీదైన పరీక్షలను పేదల కోసం ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాస్, శంకర్, ఆనంద్, ప్రభు, పావని, విజయశ్రీ, ఉమ, హర్షిణి తదితరులు పాల్గొన్నారు.

మైతాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

రాయికల్: మండలంలోని మైతాపూర్‌లో ఆదివారం జగిత్యాల పట్టణానికి చెందిన వాణి హాస్పిటల్, శ్రీరామ న్యూరో సైకియాట్రి ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు ప్రణయ్ రెడ్డి, సంతోష్ కుమార్,స్వాతి 300 మందికి ఉచితంగా వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రుల మేనేజర్లు బి. గోపాల్ నాయక్, ఎ.విజయ్ కుమార్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సైనికులకు మద్దతుగా ర్యాలీ



జగిత్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

జగిత్యాల క్రైం: యుద్ధంలో పోరాడుతున్న సైనికలకు మద్దతుగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్మీలో శిక్షణ పొందుతున్న యువత పాత బస్టాండ్ నుంచి క్లాక్‌టవర్ సర్కిల్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేత పట్టుకుని దేశంలోని ప్రతీ పౌరుడు సైనికులకు మద్దతు తెలిపితే వారిలో నైతికంగా బలం పెరుగుతుందని పేర్కొన్నారు.

గంగపుత్ర సంఘం కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల: పట్టణంలోని రాంనగర్ గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ గౌరవ అధ్యక్షుడు మాడవేణి నరేశ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాడవేణి సురేశ్, ఉపాధ్యక్షుడిగా గడ్డం అశోక్, ప్రధాన కార్యదర్శిగా దొప్పల రాజు, సహాయ కార్యదర్శిగా తోకల శ్రీనివాస్, కోశాధికారిగా దువ్వ లింగయ్య, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు.

బీర్‌పూర్ మేదరి సంఘం..

సారంగాపూర్: బీర్‌పూర్ గ్రామ మేదరి సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింత కృష్ణ, ఉపాధ్యక్షుడిగా మామిడిపల్లి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం మండల శాఖ అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీనివాస్, శ్రీ కంకాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శనిగారపు రవీందర్, శంకర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ సంఘం..

పెగడపల్లి: మండలంలోని నామాపూర్ గ్రామశాఖ అంబేడ్కర్ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షుడిగా తుడుముల అనిల్‌కుమార్, గౌరవ అధ్యక్షుడిగా రామడుగు నారాయణ, ఉపాధ్యక్షులుగా అక్కనపల్లి నాంపెల్లి, ఆరెల్లి పోచయ్య, డప్పు పోచయ్య, ఆసంపెల్లి పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల విష్ణు, సంయుక్త కార్యదర్శులుగా మ్యాక ప్రవీన్, రాజ్‌కుమార్, కొల్లూరి శేఖర్, హరీశ్, కోశాధికారిగా కొల్లూరి హరీశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మంద వేణుగోపాల్, కల్చరల్ కార్యదర్శిగా చిర శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

ఘనంగా శ్రీలక్ష్మీనృసింహ స్వామి జయంతి వేడుకలు



ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

సారంగాపూర్: బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో స్వామివారి జయంతి ఉత్సవం ఆదివారం సాయంత్రం ఆలయంలో ఘనంగా జరిగింది. శ్రీలక్ష్మీనృసింహస్వామి తన భక్తుడు ప్రహ్లాదుడి కోసం హిరణ్యకశ్యపున్ని సంహరించడానికి స్తంభం నుండి ఉద్భవించే (జన్మించే) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వొద్దిపర్తి పెద్ద సంతోష్, చిన్న సంతోష్, మధుకుమార్, భక్తులు పాల్గొన్నారు.

ధర్మపురిలో..



అలంకృతులైన యోగ, ఉగ్ర నృసింహస్వాములు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి నవరాత్రి ఉత్సవాలను మహావైభవంగా నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పంచోపనిషత్తులతో స్వామివారి అభిషేక కార్యక్రమాలు, సహస్ర నామార్చన, హారతీ, మంత్ర పుష్పం తదితర పూజలు నిర్వహించారు.